విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 21, మే 2025

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ఆమిద్యాలకు చేరిన ఉత్సవమూర్తులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఈనెల 9వ తేదీ నుంచి ప్రారంభమైన పెన్నాహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. దీంతో స్వామివారి ఉత్సవ మూర్తులను ఆమిద్యాల గ్రామానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్‌బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన కాలువ భరత్..

విశాలాంధ్ర-కణేకల్లు : మండలంలోని కణేకల్ క్రాస్‌లో జరిగే కెసిఎల్-2 క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించిన కాలవ భరత్ కణేకల్ క్రాస్‌లో జరుగుతున్న కెసిఎల్-2 క్రికెట్ పోటీలను కాలవ భరత్ టాస్ వేసి ప్రారంభించారు. ఇందులో క్రికెట్ ఆరు జట్లు పాల్గొన్నాయి. ఈరోజు నుంచి కొన్ని రోజులపాటు క్రికెట్ పోటీలు జరుగుతాయని కాలువ భరత్ చెప్పారు. కార్యక్రమంలో కణేకల్ మండలం నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు చెప్పారు.

ఇంటింటా చెత్త సేకరణ.. సమర్థవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించాలని డివిజనల్ పంచాయతీ అధికారి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణ కోసం రూ.2.50 లక్షలతో 10 ట్రైసైకిల్‌ను కొనుగోలు చేశారు. వాటిని మంగళవారం గ్రామ సర్పంచ్ లలితతో కలిసి డీఎల్‌పీఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య సమస్యలను తగ్గించడానికి చెత్త సేకరణ సహాయపడు తుందని అన్నారు. ఇంటింటా చెత్త సేకరణ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రసాద్, ఈఓఆర్డి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పద్యాల పోటీలు

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ అధికారి బి.రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో వేసవి శిబిరంలో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ నాయుడు మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండి పుస్తక పఠనం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులకు కథలు చెప్పించడం, పుస్తక పఠనం, పద్యాలు చెప్పడం, డ్రాయింగ్ నేర్పించడం, పాటలు డాన్స్ చేయించారు. అనంతరం పద్యాల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

అక్రమ ఇసుకదారులపై దాడులు

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని పెన్నా నదిపారివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇసుకాసురులపై మంగళవారం దాడి చేసి 8 ట్రాక్టర్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై ధరణి బాబు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై ధరణి బాబు మాట్లాడుతూ తాడిపత్రి సబ్ డివిజన్ ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ఆదేశాల మేరకు సాండ్ టీంతో వెళ్లి రూరల్ లిమిట్స్ లోని వరాలతోట దగ్గర పెన్నానది నందు అక్రమంగా ఇసుక తరలిస్తున్న 8 ట్రాక్టర్లను సీజ్ చేసి వాటిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భగవద్గీత విజేతలకు 26న బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-పామిడి: పట్టణంలోని అనఘా ఆత్రేయ దత్త పాదుక క్షేత్రంలో భగవద్గీత పోటీల విజేతలకు గణపతి సచ్చిదానంద స్వామి జన్మదిన సందర్భంగా ఈనెల 26న బహుమతులు పంపిణీ చేయనున్నారు. మంగళవారం 1వ తరగతి నుండీ 10వ తరగతి చదువుతున్న పామిడి పట్టణ విద్యార్థులకు భగవద్గీత 12వ అధ్యాయము మనన పోటీలు నిర్వహించారు. ఇందులో 49మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ పోటీలకు రాజకుమార్ శర్మ, టిటి. శ్రీనివాసరావు, గీత, ఉమాబాయి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో సీతమ్మ, యంహెచ్. లక్ష్మీనారాయణరెడ్డి, దత్త భోగేశ్వర విశ్వనాథ్, పత్ర.శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు దేవాలయ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు, వ్యవసాయ కూలీలకు రుణాలు మంజూరు చేయాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్పయాదవ్

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో సంయుక్తకిసాన్ మోర్చా పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి రైతులు వ్యవసాయ కూలీలు కార్మికుల పట్ల అత్యంత కర్కశంగా వ్యవహరిస్తోందని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేసినా కూడా చీమకుట్టినంత కూడా లేదని మండిపడ్డారు. రైతు నాయకులను కార్మిక నాయకులను ఉక్కుపాదంతో అణిచివేస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు సీ2 ప్లస్ 50 ప్రకారం మద్దతు ధరలు అమలు చేయాలని, 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, నూతన పాలసీ మార్కెట్ సౌకర్యాన్ని రద్దు చేయాలని, వెనుకబడిన ప్రాంతాల సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిచ్చి నిధులు పెంచాలని, ఉపాధి పని దినాలు 200 రోజులు పెంచి 600 రూపాయలు కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా అయినందున 90 శాతం సబ్సిడీపై విత్తన వేరుశనగ కాయలు పత్తివిత్తనాలు, చిరు దాన్య విత్తనాలు అన్ని రైతు సేవా కేంద్రాలలో అందించాలన్నారు. ఎకరాకు మూడు బస్తాలు వేరుశనగ కాయలు అందించి, వేరుశనగ పంట సాగు చేసి సకాలంలో వర్షాలు కురవక రైతులు తీవ్రంగా నష్టపోయారని. రైతుల దగ్గర డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, చేనేతకార్మికులకుఏడాదికి 36,000వేలు అందించాలని, అకాలవర్షాలవల్ల రైతులకు నష్టపరిహారం అందించి, అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20వేలురూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్రక్రమములో చేనేత మండల కార్యదర్శి మధు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి చికెన్ బాషా, నారప్ప, రామసుబ్బారెడ్డి, మధురెడ్డి,మసూద్ వలి, నాగరాజు, శంకర, క్రిష్ణమూర్తి, మల్లికార్జున, బాషా, నల్లక్క,లక్ష్మమ్మ, వేంకటెష్, పుల్లయ్య,కిష్టా, తదితరులు పాల్గొన్నారు.

మెస్ బిల్లుల స్వాహాకారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

మెడికల్ కళాశాల డీఎంఈకు ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : మెడికల్ కళాశాలలో మెస్ బిల్లులు స్వాహా చేసిన వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మెస్ బిల్లుల స్వాహా విషయమై విచారణ కోసం మెడికల్ కళాశాలకు వచ్చిన డీఎంఈ నరసింహులు, అడిషనల్ డీఎంఈ వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు దాదాపు 20 లక్షలకు పైగా అక్కడ పనిచేస్తున్న అకౌంటెంట్ స్వాహా చేశారని ఆరోపించారు. ఆ స్వాహా పై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేశామని, ధర్నా అనంతరం మెడికల్ కళాశాలలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న ఉద్యోగిని సస్పెండ్ చేస్తున్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ పేపర్లలో ప్రకటనలు ఇచ్చారని అన్నారు. అకౌంటెంట్‌ను సస్పెండ్ చేయడానికి ఏమైనా ప్రభుత్వ ఉద్యోగా అని ప్రశ్నించారు. రూ.20 లక్షలకు పైగా మెస్ బిల్లులు స్వాహా చేసిన వారి నుండి డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజుల క్రితం నుండి ఈ అంశంపైన ఎంక్వైరీ జరుగుతున్న సందర్భంలో ఎంక్వయిరీ కమిటీలో ఉన్న సభ్యులను మెడికల్ కళాశాలలో ఉన్న కొందరు భయభ్రాంతులకు గురి చేశారని పేర్కొన్నారు. ఏదైనా ప్రభుత్వ విద్యా సంస్థలలో హాస్టల్లో మెస్సులను అక్కడ ఇన్చార్జిగా తీసుకున్న వార్డుల పర్యవేక్షణలో జరుగుతుందనీ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వార్డెన్ల పర్యవేక్షణలో కాకుండా అక్కడ పర్సనల్గా ఏర్పాటు చేసుకున్న అకౌంటెంట్ కనుసన్నలలో జరగడం సరైంది కాదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వ మెడికల్ కళాశాల అధికారులు ఈ అంశం పైన విచారణ జరిపించి బాధ్యులపైన కేసు నమోదు చేసి డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ,ఉమా మహేష్ నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-యాడికి : పెద్దవడుగూరు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో గాంధీవిగ్రహం వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ పండించిన పంటలకు స్వామినాథన్ కమిటిసిఫారసులు వెంటనే ప్రభుత్వం అమలుచేయాలని, బోరు బావులకు మీటర్లు బిగించరాదని, గుత్తి కేంద్రంలో పత్తి కోనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని, తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ముందస్తు వర్షాలతో రైతులు భూములను దుక్కులు చేసుకొని విత్తనానికి సిద్ధమవుతున్న ఈ తరుణంలో నియోజకపరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో అన్ని రకాల విత్తనాలు 90 శాతం సబ్సిడీతో రైతు లకు ప్రభుత్వమే అందించాలన్నారు. ఎకరాకు 3 బస్తాలు వేరుశనగ కాయలు అందించాన్నారు. విత్తనశుద్ధి మందులను ఉచితంగా పంపిణీ చేయాలని, అన్నదాతసుఖీభవ కింద రూ.20 వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్ష కార్య దర్శులు, ఆదినారాయణ, ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, నారాయణస్వామి, అదిరంగారెడ్డి, గంగన్న, చిన్న గంగులు, పక్రుద్దీన్, వెంకట రాము డు, అరుణ్, బాబయ్య, రంగంరవీంద్ర పాల్గొన్నారు.

సజావుగా పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

కలెక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: సజావుగా పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని మారుతి నగర్‌లో ఉన్న కేశవరెడ్డి స్కూల్లో జరుగుతున్న 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జిల్లాలో 42 చోట్ల నిర్వహించడం జరుగుతోందని, ఈ పరీక్షలకు 11,124 మంది విద్యార్థులు హాజరవు తున్నారన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లోనూ మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయా అని అధికారులతో ఆరా తీశారు.

సమగ్ర పండ్ల తోటల అభివృద్ధి, ప్రణాళికను ఆవిష్కరించిన సీఎం

విశాలాంధ్ర-జెఎన్టియుఏ: అనంతపురం జిల్లా సమగ్ర పండ్ల తోటల అభివృద్ధి , ప్రణాళికను సీఎం చంద్రబాబు నాయుడు హైదరాబాదులో ఒక కార్యక్రమంలో ఆవిష్కరించారని అనంతపురం జిల్లా పండ్ల తోటల రైతు సంఘం అధ్యక్షుడు, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎం.అనంత రాముడు పేర్కొన్నారు. అనంతరం అనంత రాముడు మాట్లాడుతూ.. పండ్ల తోటల అభివృద్ధి, 8 అంశాలపై పరిశోధత్మక అధ్యయనం, రైతన్నల విలువైన సలహాలు, సూచనలు, మార్గదర్శకాలు, మార్కెటింగ్ మొదలు అంశాలను సంకల్పంగా పొందుపరచడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతులు సిరిసంపదలతో సరికొత్త ఆవిష్కరణలకు రైతులకు తోడుగా నిలిచేందుకు రూపకల్పన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్ చౌదరి,జి. నారప్ప రెడ్డి, ఆనంద్, వెంకటేశు పాల్గొన్నారు.

సంపద సృష్టితో పంచాయతీలు బలోపేతం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఆదాయవనరులు పెంచడం ద్వారా పంచాయతీల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు డీఎల్పీవో నాగేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం ఉంతకల్లు గ్రామంలో సంపద సృష్టి కేంద్రాల తీరు తెన్నులు పరిశీలించి ,కేంద్రం నుండి తయారుచేసిన సేంద్రియ ఎరువులను పరిశీలించారు. సిబ్బందికి తగు సూచన ఇచ్చారు. బందూరు, ఉ 0త క ల్లు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ గ్రామ వార్డు సచివాలయులకు సంబంధించిన సర్వేలు సిబ్బందితో సమీక్షించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వేసవిలో ఎక్కడా తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ భాస్కర్, ఈవోపీఆర్డీ దాస్ , పంచాయతీ కార్యదర్శి పల్లవి సర్పంచ్ ముక్కన్నా,తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హరిశ్చంద్ర నాటక ప్రదర్శన

విశాలాంధ్ర-పామిడి: మండల పరిధిలోని కండ్లపల్లి గ్రామంలో పామిడి స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయం ఆధ్వర్యంలో మంగళవారం సృజనాత్మక ప్రభుత్వ తెలుగు భాష సాంస్కృతిక శాఖ సహకారముచే సోమవారం రాత్రి నిర్వహించిన హరిశ్చంద్ర ఉచిత రంగస్థల పౌరాణిక నాటకం చూపరులకు కన్నుల విందుగా కనపరిచారు. నాటకం వేకువజాము 4 గంటల వరకు కనులార్పకుండా చూసి తన్మయత్వం చెందారు. ఈ నాటకంలో పుంజా కృష్ణారావు, నరహరి, ఎం.దేవరాజు, నారాయణరెడ్డి మస్తాన్ ఆంథోనీ, కండ్లపల్లి హనుమంతు రెడ్డి వనజ కుమారి పెనుగొండ నాగవేణి పోటీపడి తమ తమ గానమాదుర్య నటనాచాతుర్యంచే ప్రజలను ఎంతో ఆకట్టుకుని ముగ్దులను చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిఈఐసి సందర్శించిన అదనపు ఆరోగ్య సంచాలకులు

విశాలాంధ్ర-అనంతపురం: రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమం (ఆర్‌పిఎస్‌కే) పరిధిలో పనిచేస్తున్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌ను మంగళవారం డా.కె. వి.యన్.యన్. అనిల్‌కుమార్, అదనపు సంచాలకులు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా వారు డిఈఐసిలో అందుతున్న సేవలను, చికిత్సా గదులు, థెరపీ యూనిట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశమై, పిల్లలకు అందుతున్న సేవల నాణ్యతపై హర్షం వ్యక్తం చేశారు. మరింత మెరుగైన సేవల కోసం పలు సూచనలు చేశారు. ఈ సందర్శన సందర్భంగా ఆర్‌బిఎస్ కే జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా.జి.నారాయణ స్వామి. అటెండర్, స్వీపర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ అవసరమందని తెలియజేయగా నియామకం కొరకు ఫైల్ పంపాలన్నారు. ఈ సందర్శనతో డిఈఐసి సేవల ప్రమాణాలు మరింత మెరుగవుతూ జిల్లాలోని ప్రత్యేక అవసరాల గల చిన్నారులకు మరింత ప్రోత్సాహక వాతావరణం ఏర్పడుతుందని డాక్టర్ ఈబి దేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ యుగంధర్, డి పి యంఓ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిపి నోడల్ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్ ,ప్రోగ్రాం మేనేజర్ శ్రీమతి రజిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

లారీ బోల్తా.. తప్పిన ప్రమాదం..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని కురవల్లి రోడ్డులో ఓ లారీ సోమవారం అర్ధరాత్రి లారీ బోల్తా పడి తృటిలో తప్పిన ప్రమాదం చోటు చేసుకుంది. బొమ్మనహాళ్ సమీపం లోని జిందాల్ సా కర్మాగారానికి వెళుతున్న ఓ భారీ లారీ రోడ్డు గుంతలుగా ఉండడంతో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో డ్రైవర్ ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ఎలాంటి ప్రాణా పాయం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మంగళవారం ఉదయం క్రేన్ల సహాయంతో లారీని బయటకు తీశారు. రోడ్డు గుంతలుగా ఉండడం వల్లే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు అన్నారు.

ఆర్డీటీకి నిధులు అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

విశాలాంధ్ర-ఉరవకొండ : జిల్లాలో ప్రభుత్వానికి సమాంతరంగా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఆర్డీటీ సంస్థ పనిచేస్తున్నదని.. అయితే సంస్థకు విదేశాల నుంచి వస్తున్న నిధులను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం బాధాకరమని వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఒడిత్య గోవిందనాయక్ తెలిపారు. మంగళవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ 1969 నుంచి కరువు పీడితమైన అనంతపురం జిల్లాలో బడుగు, బలహీన వర్గాలు, దళిత గిరిజనులకు విద్య, వైద్యం, గృహ నిర్మాణం, అలాగే పొదుపు సంఘాలు, వికలాంగులు, క్రీడలు, ఉన్నత విద్యకు రైతాంగాన్ని ప్రోత్సహించే శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అనంతపురం జిల్లాతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో 21 జిల్లాలలో 150 మండలాలలో 4.51 లక్షల కుటుంబాలకు వివిధ రంగాలలో సేవలను అందిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం 300 కోట్ల రూపాయలకు పైగా వివిధ సంస్థలు, ప్రజల నుండి దాతల సహకారంతో నిధులు సేకరించి సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తుందన్నారు. ఇలాంటి సంస్థకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ చేయకుండా నిలిపివేయడమంటే పేదల అభివృద్ధిని అడ్డుకోవడమే అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్డీటీ ఎఫ్‌సిఆర్ఏను పునరుద్ధరించడానికి కేంద్రం ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరారు.

ప్రకాశం పంతులుకు ఘన నివాళి..

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలోనిరాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో మంగళవారం ప్రెసిడెంట్ అబూబాకర్, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో మంగళవారం టంగుటూరు ప్రకాశం పంతులు 68వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టంగుటూరు ప్రకాశం పంతులు చిత్ర పటానికి పెన్షనర్స్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్ణాంబ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులైన టంగుటూరి ప్రకాశం పంతులు ఇంగ్లాండ్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేసిన అతి తక్కువ తెలుగు వారిలో వీరు ఒకరని కొనియాడారు.. సైమాన్ కమిషన్ ఉద్యమంలో ఒక ఉద్యమ కారుడు చనిపోయిన పుడ్డు, ఆ మరణించిన వ్యక్తి దగ్గరకు వెళ్ళడానికి ఎవరికి అనుమతి ఇవ్వలేదు. కొన్ని అభియోగాల కారణంగా వీరు క్రమంగా రాజకీయ పార్టీలకు దూరమవుతూ హరిజనుల సమస్యలపై దృష్టి సారించి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారని తన పర్యటనలో వడదెబ్బ తగిలి వారు మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు, షైక్షా వలి, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

మినీ మహానాడుకు అధిక సంఖ్యలో తరలి రండి

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మర్తాడు క్రాస్‌కి కన్వెన్షన్ హాల్లో బుధవారం ఉదయం 10 గంటలకు జరగబోవు మినీ మహానాడుకు అనంతపురం పార్లమెంట్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ . ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి . ద్విసభ్య కమిటీ సభ్యులు ఆల%శీ% నరసానాయుడునియోజకవర్గ అబ్జర్వర్ పర్వీన్ తాజ్ లు హాజరవుతున్నారని ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోనీ ఆరు మండలాల మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్స్, యూనిట్. బూత్ కన్వీనర్లు మరియు గ్రామాల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, నియోజకవర్గ, నగర కమిటీల నాయకులు, అనుబంధ కమిటీల నాయకులు, మహిళలు, యువత, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సింగనమల నియోజకవర్గ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పిలుపునిచ్చారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు..

ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో జూనియర్ ఎన్టీఆర్ 42వ పుట్టినరోజు శుభ సందర్భంగా ఆయన అభిమానులు ఆశ్రమంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు చికెన్ షాపు వలి, డాక్టర్ రామాంజనేయులు, రాజు, శ్రీరాము, అంజి, శేఖర్, చిన్నవలి, రాహుల్ ఆశ్రమలోనికి విచ్చేసి వృద్ధుల మధ్యలో కేక్ కట్ చేసి, జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 21, మే 2025

650-2 సర్వే నెంబర్లో అనర్హులను వెంటనే తొలగించాలి

సిపిఐ పార్టీ కార్యదర్శి మధు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని 650-2 సర్వే నెంబర్లలో అనర్హులను వెంటనే తొలగించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగు మధు తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఏఐటియుసి, కార్మిక సంఘం, ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రెండు నెలలుగా ధర్మవరం పట్టణంలో 650-2, సర్వే నెంబర్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని, ఉద్యమాలు చేస్తున్నామని అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దారుణమని అన్నారు. ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం,అయినా కూడా ఏ ఒక్క అధికారి కూడా కార్మికుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను అధికారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిం చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆర్డీవో విచారణ చేపకట్టకుండా కాలయాపన చేయడం దారుణం అన్నారు. రాజకీయ నాయకుల ఒత్తిడి తట్టుకోలేక కార్మికుల కోసం పనిచేయడంలేదా, ఏమైనా ముడుపులు తీసుకొని పనిచేయడం లేదా మాకు అర్థం కావడం లేదని తెలిపారు. ఇప్పటికైనా ఆర్డీవో మొద్దునిద్ర వీడి 650-2 సర్వే నెంబర్ లో ఎవరైతే అనర్హులు ఉన్నారో వారిని వెంటనే తొలగించి, వారి దొంగ పట్టాలను రద్దుచేసి, అర్హులైన ప్లంబర్స్ కార్మికులకు న్యాయం చేయకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని, రెవెన్యూ కార్యాలయాల్ని ముట్టడిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు ఎర్రం శెట్టి రమణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు, గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, తాజా ఉద్దీన్, సురేంద్ర, మసూద్, చిన్న ,నాగేంద్ర, శ్రీనివాసులు, మహిళా సమైక్య నాయకులు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ పాల్గొన్నారు.

కూలీలు,కార్మికులపై వివక్ష చూపుతున్న మోడీ ప్రభుత్వం !

- ఉపాధి కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- 200 రోజులు ఉపాధి పని దినాలు చేయాలి
- ఏపీ వ్యకాసం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప

విశాలాంధ్ర-నంబులపూలకుంట : గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా కరువు జిల్లా శ్రీ సత్య సాయి జిల్లాలో పనిచేస్తున్న కూలీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో వేతనాలు చెల్లించాలని, వేతనదారులకు, కార్మికులకు పనికి తగ్గ సమాన వేతనం కల్పిస్తూ వారికి ఇన్సూరెన్స్, ఇతర అలవెన్సులు కల్పించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప డిమాండ్ చేశారు. మంగళవారం మండలం ఎన్.రెడ్డివారిపల్లి గ్రామ సమీపంలోని కొత్త కుంటలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలతో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరుస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్మిక చట్టాల గురించి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించేదని, కానీ మోడీ నాయకత్వం లోని బీజేపీ ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ ప్రస్తుతం రూ.86 కోట్లకు తెచ్చిందని తెలిపారు. పని ప్రదేశాలలో కనీసం ప్రథమ చికిత్స కిట్లు కూడా లేకపోవడం ఈ ప్రభుత్వం కూలీలు, కార్మికుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. వేసవిలో నీడ, మంచినీరు, మజ్జిగ వేతనదారులకు ప్రభుత్వమే అందించాలన్నారు.పనిదినాలు 200 రోజులకు పెంచుతూ ప్రథమ చికిత్స కిట్లు పని చేసే చోట అందుబాటులో ఉండా లని, ప్రతి వేతనదారునికి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయించా లని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని ఉపాధి హామీ పథకంలో వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు,ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి రమణ,సిపిఐ మండల కార్యదర్శి జి రమణ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య,మల్లిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి, లాలూ సాబ్, రేణికేశ్వర్ రెడ్డి, అమ్మజాన్, గోవిందమ్మ, రమణమ్మ, ఫకీర్ బి,సరస్వతి, స్వాతి, లక్ష్మీదేవి, రామ్మోహన్ రెడ్డి, వెంకటయ్య, రమణ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

గోరంట్లలో నిరసన

విశాలాంధ్ర-గోరంట్ల : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ముద్దల వెంకటరమణప్ప, మహబూబ్ బాషాల అధ్యక్షతన కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ కనీస వేతనాలు 36 వేలు, 4 లేబర్ కోడ్లు రద్దు, కనీస మద్దతు ధర చట్టం, ఉపాధి పని దినాలు 200 రోజులు, రోజు కూలి 600, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, పేదలు నివాసం ఉన్న స్థలాల్లో నివాస హక్కులు కల్పించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రం తహసీల్దార్ మారుతికి అందజేశారు. కార్యక్రమంలో ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు అంజలి, మీసాల ఆంజనేయులు, రామాంజినేయులు, అచ్చమ్మ, శోభ, గంగమ్మ , నంజుండప్ప, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాము,అంజినప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ముజీబుల్లా, రామాంజి నేయులు, మహమ్మద్, నాగరాజు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తికి వ్యాయామం అవసరం

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రతి వ్యక్తికి వ్యాయామం, యోగాసనాలు, ఆటలు ఎంతో అవసరమని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ చాలక్ ఎస్.రామాంజనేయులు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ పట్టణంలోని శివరామ నగర్లో గల భగవాన్ శ్రీ జిహేశ్వర భజన మందిరంలో ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రారంభిక వర్గ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వివేకానంద, నేతాజీ, బాలగంగాధర్ తిలక్, డాక్టర్ జి.డాక్టర్ అబ్దుల్ కలాం మొదలగు మహనీయుల ఆశయ ఆకాంక్షలను, నిజం చేయుటకు నేటి యువత వ్యక్తిగత జీవితానికి మానసిక శారీరక శిక్షణ ఎంతో అవసరం ఉందని తెలిపారు. ఈ శిక్షణకు 18 సంవత్సరాల నుండి 60 ఏళ్ల వయసు ఉన్నవారు మాత్రమే పాల్గొనాలని తెలిపారు. ఈ మూడు రోజులు నిత్యావసర వస్తువులు వెంట తీసుకొని రావలెనని తెలిపారు. మరిన్ని వివరాలకు అరవింద్ సెల్ నెంబర్ 9441391910 లేదా నరసింహులు 8885823392 కు సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

మౌలిక సదుపాయాల దిశగా మంత్రి సత్య కుమార్ మరో అడుగు

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని నేలకోట గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు బోరు పనులను నియోజకవర్గ ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, ధర్మవరం రూరల్ మండలంలోని నెలకోట గ్రామంలో ఎప్పటి నుంచో ఉన్న మంచినీటి కొరతకు శాశ్వత పరిష్కారం లభించనుంది అని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి గ్రామంలో బోరు పనులు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. గ్రామ ప్రజలు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను గుర్తించి, తక్షణమే స్పందించిన ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంబంధిత అధికారులను ఆదేశించడంతో బోరు వేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మంత్రి సత్యకుమార్ యాదవ్కు, హరీశ్ బాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ విద్యుత్ యోజన (ఆర్డిఎస్ఎస్) ద్వారా గ్రామాల్లో 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనులను కూడా హరీశ్ బాబు సమీక్షించారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు, పునర్నిర్మాణ పనుల పురోగతిని అధికారులచే తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంతో పాటు గృహ వినియోగానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించబడుతుంది అని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించేందుకు, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నేలకోట రాము, బిల్లే శ్రీనివాసులు, సుబ్బారావుపేట పవన్ కుమార్రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్దాం..

- ఘనంగా నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు
- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి : కార్యకర్తల కష్టంతోనే తెదేపా అధికారంలోకి వచ్చిందని నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పివిఆర్ గ్రాండ్లో జరిగిన నియోజకవర్గ మినీ స్థాయి మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుబాబు నాయుడు నాయకత్వంలో కోటి సభత్వాలతో రికార్డ్ సృష్టిచమన్నా రు.వైసీపీ పూర్తిగా మద్యం కుంభ కోణంలో కూరుకపోయిందని జగన్ జైలు కెళ్లడం ఖాయం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో కష్టాలు, నష్టాల పాలయ్యారని కూటమి ప్రభుత్వం వచ్చిందనే సంతోషంగా ఉన్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుతో అన్ని వర్గాల ప్రజలకు చేరువకాబోతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు మంచి చేస్తేనే నాయకుడవుతారన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మహిళా నాయకురాలు పర్వీన్ బాను, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షా దున్నిసా, వైస్ చైర్మన్లు సుధారాణి, రాజశేఖర్ ఆచారి టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

విశాలాంధ్ర-గుడిబండ : మండల పరిధిలోని మందలపల్లి గ్రామ సరిహద్దులో బుధవారం ఉపాధి హామీ పనులను ఏపీఓ శివన్న పరిశీలించారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ప్రతి ఆర్థిక సంవత్సరానికి 100 రోజులు పనిని ప్రభుత్వం కల్పిస్తున్నదని ప్రతిఒక్కరూ వందరోజులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆయన టెక్నికల్ అసిస్టెంట్ లోకేష్,ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ లతో మాట్లాడుతూ కూలీలకు రోజుకు సరిపడ్డ కొలతను ప్రతిరోజు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకంలో తప్పనిసరిగా హాజరవ్వాలని లేనిపక్షంలో జాబ్ కార్డు తొలగించే ప్రక్రియ మొదలవుతుందని వెల్లడించారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఉపాధి హామీ పథకంలో భాగస్వాముల అవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

టిడిపి మండల కన్వీనర్గా ఈశ్వర ప్రసాద్

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ టీడీపీ మండల కన్వీనర్గా మంగళవారం ఈశ్వరప్రసాద్ను ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఆడదాకులపల్లి గ్రామం ఆయన భార్య మమత సర్పంచ్గా ఐదేళ్లపాటు పనిచేశారు, సోషల్ మీడియాలోనూ ఆయన బాగా యాక్టివ్ గా పని చేస్తూ ప్రజలను పార్టీ వైపు తిప్పుకోవడంలో నేర్పరి తనం చూపడం, మంత్రికి ముఖ్య అనుచరుడుగా ఉండటం, మృదుస్వభావి, మంచి వాక్చాతుర్యం కలిగిన వ్యక్తిగా గుర్తింపు కగిఉండటం వల్ల మండలంలోని అన్ని పంచాయతీల నుంచి గ్రామ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఈశ్వర ప్రసాద్ను ఎంపిక చేశారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ విజన్కు కేంద్రం మద్దతు

ధర్మవరం హస్తకళల అభివృద్ధికి మరో ముందడుగు

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధికి తీసుకుంటున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఇటీవల సత్య కుమార్ యాదవ్ 30 ఏప్రిల్ 2025న కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ రాసిన లేఖకు తగిన స్పందన లభించింది. ధర్మవరం లో ముడి పదార్థాల డిపో ఏర్పాటు కోసం ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ టెక్నాలజీ సపోర్ట్ స్కీమ్ ఫర్ హ్యాండీక్రాఫ్ సెక్టార్ కింద ఆమోదం కోరారు. దీనికి స్పందనగా, కేంద్ర మంత్రి 13 మే 2025న అధికారికంగా ఉత్తరం రాసి, ఆ లేఖను సంబంధిత విభాగానికి అవసరమైన చర్యలు తీసుకునే విధంగా ఫార్వార్డ్ చేసినట్లు తెలిపారు. ఈ చర్య ద్వారా ధర్మవరం హస్తకళల రంగానికి విశేషంగా మేలు జరగనుంది. ఈ ప్రాజెక్ట్ అమలు అయితే, వేలాది మంది కళాకారులకు నాణ్యమైన ముడి పదార్థాలు తక్కువ ధరకు, సమయానికి అందుబాటులోకి వచ్చి వారి జీవనోపాధికి స్థిరత కలగనుంది. మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందిస్తూ, ధర్మవరం కళాకారుల సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్రం పరస్పర సహకారంతో ముందుకు సాగుతున్నాం అని తెలిపారు. ఇది వోకల్ ఫర్ లోకల్ దిశగా ఒక గొప్ప అడుగు అని తెలిపారు. పట్టణ కళాకారులు కూడా హర్ష వ్యక్తం చేశారు.

ప్రతిభ గల విద్యార్థులకు సత్కారం

నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో బహుమతులు

విశాలాంధ్ర-గోరంట్ల : మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. బుధవారం గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో పదవ తరగతి ఇంటర్మీడియట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దేవాంగ తొగట నేత కార్మికుల పిల్లలకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఉత్తమ ప్రతిబా పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు, విద్యార్థులకు పెద్ద బాలశిక్ష, డిక్షనరీ, భగవద్గీతలనుబహూకరించి మెమెంటోలతో సత్కరించారు, నిత్యశ్రీ జ్యువెలర్స్ నిమ్మల శ్రీధర్, ఆగిసం నాగరాజు వార్డు మెంబర్, వట్టి వెంకట రమణ, కట్టా నారాయణ భార్గవ్ ఆర్థిక సహకారం అందించారు. దాతలకు శాలువా పూలహారంతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, శ్రీ దేవాంగం జగదీశ్వర, తెలుగు పండిట్ కెంపుల నాగభూషణ, తెలుగు పండిట్ విజయ నాయక్, కెంపుల చంద్రమోహన్ పాల్గొన్నారు, చౌడేశ్వరి కాలనీలో ఉండే సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ విజయ్, గణేష్, హరి, భార్గవ్, హరినాథ్ ,శ్రీనాథ్, రాజేష్, సింధు, ఉషా, కిరణ్, నిమ్మల కిష్ట, మంజు, గిరీష్, ఉదయ్కుమార్, హరిబాబు విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తూ రూ.23 వేల ఆర్థిక సహకారం అందించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

నీతి కథలు మంచి స్ఫూర్తినిస్తాయి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో ఉచిత శిక్షణా కార్యక్రమంలో భాగంగా నీతి కథలు మంచి స్ఫూర్తిని ఇస్తాయి అని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలియజేశారు. ఈ సందర్భంగా అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు, డ్రాయింగ్, వివిధ కళలను, యోగాను అభ్యసించాలని యోగా వలన చక్కటి ఆరోగ్యం, మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. టీచర్ వెన్నెల ద్వారా నీతి కథలు చెప్పడం, వాటి వలన కలుగు నీతులను తెలపడం జరిగిందన్నారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు ఉంటుందన్నారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయని, అంతేకాకుండా మా గ్రంథాలయంలో ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చినచో ఉచిత సభ్యత్వం ఉందని.. ఈ అవకాశాన్ని కూడా పాఠకులు, నిరుద్యోగులు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ కార్యక్రమంలో 24 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు ..

విశాలాంధ్ర-అగళి/రొళ్ల : అగళి, రొళ్ల మండలంలో ప్రభుత్వ అసైండ్ భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ ఉమ్మడి జిల్లా ఎన్ టి పి సి, నెట్ క్యాప్ కన్సల్టెంట్ జి ఎం విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆయన అగళి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఇందుకు సంబంధించిన మ్యాప్, స్కెచ్లను పరిశీలించారు. మండలంలో 2 వేల ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అవసరమైన భూములను గుర్తిస్తామన్నారు. అసైండ్ భూములు, పట్టా భూములు, రైతులకు ఎకరాకు సంవత్సరానికి రూ.31 వేలు చొప్పున అందిస్తామని వెల్లడించారు. ప్రతి రెండేళ్లకు 5 శాతం పెంచుతామని చెప్పారు. రైతుల ఇష్టంతోనే సోలార్ పవర్ప్లాంట్కు అవసరమైన భూములు సేకరిస్తామన్నారు. వీఆర్వోలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర్, వీఆర్వోల పాల్గొన్నారు. అలాగే రొళ్ల తహసీల్దార్ కేంద్రంలో వీఆర్వోలతో సమావేశమై విధివిధానాలపై చర్చించారు.

డివిజన్ ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆర్డీవో మహేష్

విశాలాంధ్ర-ధర్మవరం: జిల్లాలో భారీ ఉరుములు పిడుగులతో కూడిన వర్షాలు పడే సూచనలు నందున ధర్మవరం రెవెన్యూ డివిజన్ ప్రజలందరూ ఈనెల 19వ తేదీ నుండి 24న వరకు అప్రమత్తంగా ఉండాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ధర్మవరం డివిజన్లోని అన్నీ తహశీల్దార్ల కార్యాలయము నందు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, ధర్మవరంలో కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. రెవిన్యూ డివిజనల్ అధికారి, ధర్మవరం వారి కార్యాలయపు కంట్రోల్ రూము ఫోన్ నెంబర్: 9866057959 గా కలదు అని తెలిపారు. కావున డివిజన్ లోని ప్రజలు భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా వుండాలి అని, అత్యవసర పరిస్థితులలో సంబంధిత తహశీల్దారు కార్యాలయపు కమాండ్ కంట్రోల్ వారిని సంప్రదించాలని తెలిపారు. ధర్మవరం తహశీల్దారు వారి కార్యాలయం సెల్ నెంబర్ 9553929724, బత్తలపల్లి తహశీల్దారు వారి కార్యాలయం 7416597120, తాడిమర్రి తహశీల్దారు కార్యాలయం 9391164803, ముదిగుబ్బ తహశీల్దారు వారి కార్యాలయం 6301279595, చెన్నేకొత్తపల్లి తహశీల్దారు వారి కార్యాలయం 7981734346, కనగాన పల్లి తహశీల్దారు వారి కార్యాలయం 8555828121లో సంప్రదించాలన్నారు.

మినీ మహానాడు పండుగకు తరలిరండి..



విశాలాంధ్ర-ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గ మినీ మహానాడు పండుగకు ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి మినీ మహానాడు పండుగను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ,ప్రతి ఏడాది జరిగే మినీ మహానాడు పండుగను ధర్మవరం నియోజకవర్గంలో పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో అట్టహాసంగా విజయవంతంగా జరుపుకుందామని తెదేపా నాయకులు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈనెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణం గాంధీనగర్లో గల శ్రీ మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో మినీ మహానాడు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్తో పాటు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కెపార్థసారధి, నియోజకవర్గ అబ్జర్వర్ నాగేంద్ర కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ అన్ని విభాగాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నిధులివ్వండి.. పనులకు ఊతమివ్వండి

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రజా సంక్షేమం కోసం పలు అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు ప్రజాప్రతినిధులకు పనులుగా పంచి పెడితే కనీసం అభివృద్ధి అయినా అడుగు కదులుతుందని పలువురు ఎంపీటీసీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంపీపీ వెంకటరత్నమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ అందరం కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. మండలంలోని ప్రజలకు ప్రభుత్వం నుండి అందే పథకాలతో పాటు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు సిరికల్చర్ ద్వారా మల్బరీ షెడ్లు రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు పశువులకు ప్రత్యేక టీకాలు కొత్త రేషన్ కార్డుల తదితర వాటిపై ఆయా శాఖ అధికారులు వివరించారు. ఎంపీటీసీ సభ్యులు అశ్వత్త జై కిసాన్ ఆదినారాయణలు మాట్లాడుతూ మండల అభివృద్ధి నిధులు కోటి రూపాయలకు పైగా ఉన్నాయని వాటిలో ప్రతి ఎంపీటీసీకి పనులు కల్పిస్తే అభివృద్ధి ముందుకెళుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అసౌకర్యాల వల్ల ప్రజలు మాపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక పెన్షన్ దారుల కన్నా నెల వచ్చిందంటే పెన్షన్ అందుతుంది. కనీసం ప్రజాప్రతినిధులుగా ఉన్న మాకు ఏ సదుపాయం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి నిధులకు ఎలాంటి రాజకీయ అడ్డంకులు లేకుండా చూడాలన్నారు. గత నాలుగు ఐదు సమావేశాలలో నిధులు ఉన్నా కూడా అభివృద్ధికి గానీ ప్రజల సంక్షేమానికి గాని సర్వసభ్య సమావేశం ఏ ఒక్క తీర్మానం చేయలేదని సభ్యులు చర్చించుకోవడం గమనార్హం. నిధులు ఎందుకు పనులకు కేటాయించలేదు అన్నమాటకి అధికారుల నుండి సమాధానం కరువైంది. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి వైస్ ఎంపీపీలు నీలావతి అంజన్ రెడ్డి విద్యుత్ శాఖ ఇంజనీర్ వెంకటేశ్వర్లు ఏవో శ్రీలత ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు..

ఆ సచివాలయానికి దిక్కెవరు...?

విశాలాంధ్ర-చిలమత్తూరు : చిలమత్తూర్ పంచాయతీ పరిధిలోని మరువ కొత్తపల్లి గ్రామంలో సచివాలయం 2 కు దిక్కెవరని ఆ సచివాలయ పరిధిలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఉదయం 10.30 కావస్తున్నా ఏ ఒక్క అధికారి కూడా అటువైపు చూడకుండా ఉంటే సచివాలయం ఉన్నట్ల లేనట్లా అర్థం కావడం లేదంటూ చర్చించుకుంటున్నారు, ప్రస్తుతం రేషన్ కార్డులలో చేర్పులు మార్పుల కోసం, పలు రకాల సర్టిఫికెట్ల కోసం, రెన్యూవల్ కోసం, ప్రజలు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండల కేంద్రానికి కూత వేట దూరంలో ఉండే సచివాలయాల పనితీరే ఇలా ఉంటే మారుమూల ప్రాంతాలలో ఉండే సచివాలయాల సంగతి చెప్పనక్కర్లేదని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో ఈ తప్పిదాలు జరుగుతున్నాయని మండిపడుతున్నారు. అధికారులు స్పందించి సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రొద్దంలో ఘనంగా తిరంగా యాత్ర

విశాలాంధ్ర-రొద్దం: మండల కేంద్రంలో రొద్దం పెద్ద ఆంజనేయ దేవాలయం నుండి గ్రామ పురవీధుల గుండా బుధవారం తిరంగా యాత్ర నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్తో మన భారతదేశ సైనిక దళాలు, భారత ప్రధాని నరేంద్ర మోడీ మద్దతుగాతిరంగా యాత్ర ద్వారా దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఈ పవన్ సీనియర్ నాయకులు నీరు గంటి వేణుగోపాల్ గంగాధర్ మహదేవ్ నారాయణరెడ్డి ఉపాధ్యక్షుడు తిప్పయ్య స్వామి కార్యదర్శులు తోగట రవిశంకర్ మనోహర్ రాజు ప్రకాష్ నరేష్ లక్ష్మీనారాయణ గుప్తా టిడిపి నాయకులు లింగమయ్య పాల్గొన్నారు.

అక్రమంగా రోడ్డుపై మట్టి ..

అంగన్వాడి కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులు

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలో గౌడనకుంట గ్రామంలో ఇందిరమ్మ కాలనీ రోడ్డు ప్రక్కన కొందరు రైతుల భూములు ఉన్నాయి. గతంలో హద్దులకు ముళ్లకంచెలను కూడా వేసుకున్నారు. ఆ భూములను వదిలి పక్కనే ఉన్న రోడ్డుకు ఆనుకొని ఇందిరమ్మ కాలనీ ఇండ్లు మంజూరు ప్రభుత్వం చేసి 25 లింకుల రోడ్డును కూడా వదిలారు. అయితే ప్రస్తుతం రోడ్డుకు సగభాగం తమ భూమి ఉన్నదని కొందరు రోడ్డుపై మట్టిని ట్రాక్టర్ ద్వారా తోలించి అక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారరి తహసిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ రజత కుమారికి, ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. రెండు రోజులుగా వర్షం కురుస్తుండడంతో ఇందిరమ్మ కాలనీ వాసులు రోడ్డుపై వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపైనే అంగన్వాడి కేంద్రానికి వెళ్లే పిల్లలు సెంటర్కు పంపడానికి కావడం లేదని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డుపై తోలిన మట్టిని తొలగించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రంగా థియేటర్ ఆవరణలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చిందని తారక్ చేయుత చారిటబుల్ ట్రస్టు, జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు అంకె రామాంజ నేయులు ఉపాధ్యక్షులు వెంకటేష్, తుకారాం, ముత్యాలు, రమేష్ నవకుమార్, వేణుగోపాల్, గురునాథ్ తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ నందమూరి తారకరామారావు జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేసిన వారికి ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామన్నారు. ఇప్పటికే తారక్ చేయుత చారిటబుల్ ట్రస్టు, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 44 మంది రక్తదానం చేశారన్నారు. పేరుపేరునా కృతజ్ఞతలను తెలియజేశారు.

నేడు పెనుకొండ నియోజకవర్గంలో..

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ టీడీపీ కార్యాలయంలో బుధవారం 44వ మినీ మహానాడు కార్యక్రమం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథిగా హిందూపురం ఎంపీ బికే పార్థసారథి, మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప హాజరవు తారని నాయకులు తెలిపారు. పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్, పార్టీ అనుబంధ కమిటీల నాయకులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని తెలియజేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 21, మే 2025

ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలి..

చెత్త వేసే షాపులపై జరిమానా వసూలు చేయాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేసే షాపులపై జరిమానాలు ఖచ్చితంగా వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను జిల్లా ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ ఆవరణంలో ఎక్కడపడితే అక్కడ చెత్తను ఉండటంపై అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. డస్ట్ బిన్లలో వేయకుండా చెత్తను బయట పడేస్తున్నారని, పరిశుభ్రత చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బస్టాండ్‌లో అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. స్టాల్స్ ఎదుట డస్ట్ బిన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. స్టాల్స్ ఎదుట డస్ట్ బిన్స్ లేకపోవడంతో వారి నుంచి జరిమానాలను వసూలు చేయాలన్నారు. బస్టాండ్ ఆవరణంలోని రెండు షాపులపై 25 వేల రూపాయల చొప్పున జరిమానా విధించి వసూలు చేయాలని, అప్పటివరకు రెండు షాప్ లను మూసివేయించాలన్నారు. బస్టాండ్ ఆవరణంలోనూ, ప్రతి స్టాల్ ముందు కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎవరు కూడా బయట చెత్త వేయకుండా చూడాలన్నారు. డ్రైనేజ్ ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా చూసుకోవాలన్నారు. బస్సులు నిలిపే ఫ్లాట్ ఫార్మ్ వద్ద నేమ్ బోర్డ్స్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్ ఆవరణంలో ఉన్న గుంతలను పూడ్చి సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు కూడా అనునిత్యం శుభ్రం చేస్తూ ఉండాలన్నారు. సందర్భంగా స్వీపర్లతో మాట్లాడుతూ వారి విధులు నిర్వహించే తీరుపై ఆరా తీశారు. ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిపో మేనేజర్ నాగభూపాల్, స్టేషన్ మేనేజర్ మూర్తి, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ లక్ష్మి పాల్గొన్నారు.

ఆక్రమణలపై గట్టి చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర అనంతపురం
నగరంలో పండమేరు, నడిమివంక, వంకలు, తదితర కాలువల ఆక్రమణలపై గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నగరంలో పండమేరు, నడిమి వంక, వంకలు, తదితర కాలువల ఆక్రమణలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరం లో పండమేరు, నడిమివంక, వంకలు, వాగులు ఆక్రమణలపై ఇప్పటికే సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఆక్రమణదారుల ఇంటికి నోటీసులు అతికించాలని, చేతికి కూడా నోటీసులు ఇవ్వాలని, పెయింటింగ్ కూడా వేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆక్రమణదారులపై గట్టిగా చర్యలు తీసుకుంటేనే భయం ఉంటుందన్నారు. సర్వే అధికారులు ఆక్రమణలపై సర్వే చేయాలన్నారు. ఆర్డీవో, తహసిల్దార్లు జాయింట్ కలెక్టర్‌తో ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో మాట్లాడాలన్నారు. వాగులు, వంకల్లో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఉండరాదని, వర్షం వచ్చినా నీరు నిలబడకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

650-2 సర్వే నెంబర్లో అనర్హులను వెంటనే తొలగించాలి

సిపిఐ పార్టీ కార్యదర్శి మధు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని 650-2 సర్వే నెంబర్లలో అనర్హులను వెంటనే తొలగించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఏఐటియుసి, కార్మిక సంఘం, ఫ్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రెండు నెలలుగా ధర్మవరం పట్టణంలో 650-2, సర్వే నెంబర్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని, ఉద్యమాలు చేస్తున్నామని అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేకపోవడం దారుణమని అన్నారు. ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం, అయినా కూడా ఏ ఒక్క అధికారి కూడా కార్మికుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను అధికారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆర్డీవో విచారణ చేపకట్టకుండా కాలయాపన చేయడం దారుణం అన్నారు.రాజకీయ నాయకుల ఒత్తిడి తట్టుకోలేక కార్మికుల కోసం పనిచేయడంలేదా, ఏమైనా ముడుపులు తీసుకొని పనిచేయడం లేదా మాకు అర్థం కావడం లేదని తెలిపారు. ఇప్పటికైనా ఆర్డీవో మొద్దునిద్ర వీడి 650-2 సర్వే నెంబర్‌లో ఎవరైతే అనర్హులు ఉన్నారో వారిని వెంటనే తొలగించి, వారి దొంగ పట్టాలను రద్దుచేసి, అర్హులైన ఫ్లంబర్స్ కార్మికులకు న్యాయం చేయకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని, రెవెన్యూ కార్యాలయాల్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు ఎర్రం శెట్టి రమణ, ఫ్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు, గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి అంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, తాజా ఉద్దీన్ పాల్గొన్నారు.

క్షయ పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-శెట్టూరు : క్షయ, టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా క్షయ వ్యాధి అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న టీబీ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం టీబీ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం దాదాపుగా వంద రోజులు ఉంటుందని గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించి సంరక్షణ పరీక్ష సి వై టివి చర్మ రోగితో పాటు నివసించే వ్యక్తులకు పరీక్ష నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయకుండా సమర్థవంతంగా అమలుపరచలని ఆదేశం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తరుణ్ సాయి, సిహెచ్ఓ, శోభ లత, సూపర్వైజర్ లీలావతి, స్టాఫ్ నర్స్ స్నేహ, యామని, శివ ప్రసాద్, భార్గవి టీబీ పేషెంట్ తదితరులు పాల్గొన్నారు.

పెన్నహోబిలం ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-ఉరవకొండ : పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హుండీలను మంగళవారం బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి పాండురంగారెడ్డి పర్య వేక్షణలో ఇన్‌స్పెక్టర్ వన్నూరు స్వామి, కె.రాణి ఆధ్వర్యంలో హుండీలను లెక్కించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారికి రమేష్‌బాబు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను, ముడుపులను లెక్కించగా ఆలయానికి రూ.15,85,888 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. అన్నదానం హుండీ ద్వారా రూ. 8,212 ఆదాయం వచ్చిందన్నారు. ఈ హుండీ లెక్కింపులో అనంతపురానికి చెందిన శివాలయం సేవా భక్తులు, షిరిడి సాయి సేవా సమితి సభ్యులు, గుంతకల్లు హనుమాన్ సేవా సమితి సభ్యులు విరుతో పాటు టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర్ మాజీ సర్పంచ్ గోవిందు సెక్షన్ పల్లి గుర్రం నరేష్‌పాల్గొన్నారు.

ఆడపిల్లను చదివిద్దాం.. సంరక్షిద్దాం

విశాలాంధ్ర-ఉరవకొండ : మండలంలోని రాకెట్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మంగళవారం ఆడపిల్లను సంరక్షిద్దాం ఆడ పిల్లలను చదివిద్దాం అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, సిహెచ్ఓ నాగ రంగయ్య మాట్లాడుతూ పుస్తకాలు మోసే వయసు లో పుస్తెల భారం వద్దని అన్నారు. చిన్నవయసులో పెళ్లివలన అమ్మా యిల శారీరిక మానసిక ఆరోగ్యం క్షీణిస్తోందని గృహహింస, లైంగిక హింసకు దారితీస్తుందని అన్నారు. బాల్య వివాహాల వల్ల అమ్మాయిల చదువు పాడవుతుందని, భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. బరువు తక్కువ పిల్లలు పుట్టడం, చనిపోయిన పిల్లలు పుట్టడం అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలు పుట్టడం లాంటివి జరుగవచ్చునని తెలిపారు. గర్భస్థ లింగనిర్ధార పరీక్షలు నిర్వహించి ఆడశిశువును భ్రూణ హత్యలకు పాల్పడటం నేరమని అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శేఖర్, స్వర్ణలత, సునీత, జినాతున్నిసా, కుమారిభాయ్ పాల్గొన్నారు.

పిల్లర్ వేశారు.. డీపీ మరిచారు

విశాలాంధ్ర-కణేకల్లు : కనేకల్ గ్రామంలో చెరుకట్ట రోడ్డు నందుగల ప్రక్క సైడ్‌లోన కొన్ని నెలల క్రితం డిపి పెట్టడానికి సిమెంట్ రింగులు తెచ్చి దానిపైన కూర్చోబెట్టారు. తర్వాత దాన్ని ప్రక్కనే కొత్తగా కాంక్రీట్ సిమెంట్ గల పిల్లర్లు కట్టారు.. అంతే మరిచిపోయారు, విద్యుత్ అధికారులు, నెలలు గడిచిన ఆ సిమెంట్ పిల్లర్ అలానే ఉంది. పొరపాటున సిమెంట్ దిమ్మె కూలిపోతే ఆ డీపీ కిందపడితే ఎవరికైనా ప్రమాదం వాటిల్లుతుందని ప్రజలు చెబు తున్నారు. అధికారులు డిపిని కొత్తగా కట్టించిన కాంక్రీట్ పిల్లర్ పైన యధావిధిగా అమర్చి ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు ఎస్ఆర్ఆర్ ట్రస్టు ద్వారా ప్రతిభా పురస్కారాల ప్రదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడియట్ ప్రభుత్వ కళాశాలలో చదివి అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బుధవారం టీడీపీ కార్యాలయంలో ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, చైర్మన్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ప్రతిభా పుష్కారాలను ప్రదానం చేయనున్నామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

నాచేపల్లిలో భగీరథ జయంతి

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని నాచేపల్లి గ్రామంలో ఉప్పర కులస్తులు భగీరథ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఊరేగించారు అనంతరం కుంభమేళ తాళాలతో కలస పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

నేడు కూటమి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-అగళి : ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా మన దేశ సైన్యానికి మద్దతుగా మండలకేంద్రంలో బుధవారం ఉదయం 11 గంటలకు శంకర దేవస్థానం నుంచి "తిరంగా ర్యాలీ"నిర్వహిస్తునట్లు బిజెపి టిడిపి జనసేన మండల అధ్యక్షులు విక్టోరియా రాణి. కుమారస్వామి. భాను ప్రకాష్ తెలిపారు.జడ్పిటిసి ఉమేష్ బిజెపి కిషన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగే ర్యాలీ కార్యక్రమానికి కూటమి పార్టీల జిల్లా నియోజకవర్గ మండల నాయకులు పట్టణ ప్రజలు పాల్గొని దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఆంధ్ర ప్రదేశ్ ముద్దు బిడ్డ మురళి నాయక్ కి ఘన నివాళి అర్పించి అదేవిధంగా సైన్యం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్ర స్థావరాలు కూల్చి వేసి వారిని మట్టుబెట్టిన ధైర్య సాహసాల గుర్తుగా త్రివిధ దళాల సైన్యానికి గౌరవ ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా సంఘీభావ ర్యాలీ లో పాల్గొనాలని విజయవంతం చేయాలని వారు కోరారు.

జీవవైవిధ్య పంటలు నేలకు సారం

విశాలాంధ్ర బొమ్మనహాళ్,: జీవవైవిధ్య పంటలను పండించడం వల్ల సారవంతమైన నేల సాగుకు దోహదపడుతుందని రాయదుర్గం ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇన్చార్జ్ భీమన్న అన్నారు. మంగళవారం మండలంలోని గోవిందవాడ గ్రామంలో రైతు బసప్పకు చెందిన ఆరు ఎకరాల పొలంలో పీఎండీఎస్(ప్రీమన్సూన్ డ్రైసోయింగ్) పద్ధతిలో విత్తనాలపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించి బసప్ప అనే రైతు పొలంలో సాగుచేశారు. భూమిలో సారవంతం పెంచేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జీవవైవిధ్య పంటలు వేయడం ద్వారా పండించడం వల్ల సారవంతమైన నేల సాగుకు ఉపయోగపడుతుందని అన్నారు. నేలలో పోషకాలు సమతుల్యంగా ఉండి నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీని వల్ల పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులు దీనిపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ఐదు రకాల ప్రధాన పంటలు, 20 రకాల జీవ వైవిధ్యపంటలు విత్తనాలను జీవామృతంతో విత బినశుద్ధి చేసి ఘన జీవితంతో పాటు విత్తనం విత్తడం వలన నేలజీవవైవిధ్యం ఏర్పడి నేలకు సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపీవో శివన్న

విశాలాంధ్ర గుడిబండ : మండల పరిధిలోని మందలపల్లి గ్రామ సరిహద్దులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఏపీఓ శివన్న పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ప్రతి ఆర్థిక సంవత్సరానికి 100 రోజులు పనిని ప్రభుత్వం కల్పిస్తుందని ప్రతి ఒక్కరు వందరోజులు పూర్తి చేసుకోవాలని కూలీలకు సూచించారు. అనంతరం ఆయన టెక్నికల్ అసిస్టెంట్ లోకేష్,ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ లతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలోని కూలీలకు రోజుకు సరిపడ్డ కొలతను ప్రతిరోజు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగినటువంటి ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకంలో తప్పనిసరిగా హాజరవ్వాలని లేనిపక్షంలో జాబ్ కార్డు తొలగించే ప్రక్రియ మొదలవుతుందని ఈ విషయాన్ని గమనించి జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఉపాధి హామీ పథకంలో భాగస్వాముల అవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలపై సర్వే పరిశీలించిన ఎంఈఓ గంగప్ప

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని కేకాతి గ్రామంలో ప్రత్యేక అవసరాలకు కలిగిన పిల్లల వివరాలు పై ఇంటింటా సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఎంఈఓ గంగప్ప ఐఆర్పీలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సిడబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలను గుర్తించి సంబంధిత పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని అలాగే సదరమ్ ప్లాంట్ నమోదు చేయించాలని సిడబ్ల్యుయేషన్ పిల్లలకు విద్యను అందించాలని ఐఆర్పిలనకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పీలు సరస్వతి వాణిశ్రీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గోరంట్ల మండలంలో సర్వే

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విలాంగ పిల్లల గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని గోరంట్ల మండలంలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి గోపాల్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ నందు దివ్యంగా పిల్లలకు గుర్తింపు సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం మండల విద్యాధికారి గోపాల్ మాట్లాడుతూ... మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం ద్వారా అందుతున్న మౌలిక వసతులు, నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమ్మిళిత విద్యాబోధన ఉపాధ్యాయులు ఉమాదేవి, సిఆర్ఎఫ్ హారున్ బాషా, పిటిఐ అరుణకుమారి, ఎమ్మార్సీ సిబ్బంది హాజరయ్యారు.

ఘనంగా టీడీపీ సీనియర్ నాయకుడు నాగరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ రావిలా లక్ష్మి భర్త నాగరాజు జన్మదినం సందర్భంగా మంగళవారం పట్టణంలోని త్యాగరాజ నగర్లో వెలసిన శ్రీ ఉమనార్మదేశ్వర శివాలయంలో ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన్ను ఘనంగా సన్మానించారు. అనంతరం టీడీపీ 4వార్డ్ ఇంచార్జ్ అశోక్ ఆధ్వర్యంలో ఆలయం ప్రాంగణంలో 57 కొబ్బరికాయలు కొట్టారు. శివాలయం సర్కిల్ వద్ద వార్డ్ పార్టీ ఇంచార్జ్ అశోక్, నాయకులు టపాసులు పేల్చి, కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్ రావెల లక్ష్మీ భర్త నాగరాజు ఇంటి వద్ద పెద్దఎత్తున తన జన్మదిన వేడుకలు పండగ వాతావరణం కల్పించేలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, బాలాజీ, ఆలయ అర్చకులు అశ్వర్థ నారాయణమూర్తి, కమిటీ సభ్యులు గోవిందరెడ్డి, ప్రదీప్, డాక్టర్ నాగేంద్రబాబు, శేషారెడ్డి, సాయిచరణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు రెడ్డి, విజయ్ కుమార్, బుడ్డప్ప, మల్లికార్జున, అబుబాకర్, నూరి వార్డు ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నాచేపల్లిలో భగీరథ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని నాచేపల్లి గ్రామంలో ఉప్పర కులస్తులు భగీరథ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఊరేగించారు అనంతరం కుంభమేళ తాళాలతో కలస పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ఆమిద్యాలకు చేరిన ఉత్సవమూర్తులు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఈనెల 9వ తేదీ నుంచి ప్రారంభమైన పెన్నాహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాలు మంగళవారం ముగిశాయి. దీంతో స్వామివారి ఉత్సవ మూర్తులను ఆమిద్యాల గ్రామానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్‌బాబు, అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన కాలువ భరత్

విశాలాంధ్ర-కణేకల్లు : మండలంలోని కణేకల్ క్రాస్‌లో జరిగే కెసిఎల్-2 క్రికెట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించిన కాలవ భరత్ కణేకల్ క్రాస్‌లో జరుగుతున్న కెసిఎల్-2 క్రికెట్ పోటీలను కాలవ భరత్ టాస్ వేసి ప్రారంభించారు. ఇందులో క్రికెట్ ఆరు జట్లు పాల్గొన్నాయి.ఈరోజు నుంచి కొన్ని రోజులపాటు క్రికెట్ పోటీలు జరుగుతాయని కాలువ భరత్ చెప్పారు. కార్యక్రమంలో కణేకల్ మండలం నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు చెప్పారు.

ఇంటింటా చెత్త సేకరణ.. సమర్థవంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించాలని డివిజనల్ పంచాయతీ అధికారి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణ కోసం రూ.2.50 లక్షలతో 10 ట్రైసైకిల్‌ను కొనుగోలు చేశారు. వాటిని మంగళవారం గ్రామ సర్పంచ్ లలితతో కలిసి డీఎల్‌పీఓ ప్రారంభించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య సమస్యలను తగ్గించడానికి చెత్త సేకరణ సహాయపడు తుందని అన్నారు. ఇంటింటా చెత్త సేకరణ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రసాద్, ఈఓఆర్డి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పద్యాల పోటీలు

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ అధికారి బి.రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో వేసవి శిబిరంలో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ నాయుడు మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండి పుస్తక పఠనం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులకు కథలు చెప్పించడం, పుస్తక పఠనం, పద్యాలు చెప్పడం, డ్రాయింగ్ నేర్పించడం, పాటలు డాన్స్ చేయించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

అక్రమ ఇసుకదారులపై దాడులు

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని పెన్నా నదిపారివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇసుకాసురులపై మంగళవారం దాడి చేసి 8 ట్రాక్టర్లు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై ధరణి బాబు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై ధరణి బాబు మాట్లాడుతూ తాడిపత్రి సబ్ డివిజన్ ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ఆదేశాల మేరకు సాండ్ టీంతో వెళ్లి రూరల్ లిమిట్స్ లోని వరాలతోట దగ్గర పెన్నానది నందు అక్రమంగా ఇసుక తరలిస్తున్న 8 ట్రాక్టర్లను సీజ్ చేసి వాటిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భగవద్గీత విజేతలకు 26న బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-పామిడి : పట్టణంలోని అనఘా ఆత్రేయ దత్త పాదుక క్షేత్రంలో భగవద్గీత పోటీల విజేతలకు గణపతి సచ్చిదానంద స్వామి జన్మదిన సందర్భంగా ఈనెల 26న బహుమతులు పంపిణీ చేయనున్నారు. మంగళ వారం 1వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న పామిడి పట్టణ విద్యార్థులకు భగవద్గీత 12వ అధ్యాయం మనన పోటీలు నిర్వహించారు. ఇందులో 49మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ పోటీలకు రాజ కుమార్ శర్మ, టిటి. శ్రీనివాసరావు, గీత, ఉమాబాయి న్యాయ నిర్ణేతలుగా వ్యవహ రించారు. కార్యక్రమంలో సీతమ్మ, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.